# పుస్తకాల పేరుతో వ్యాపారమా శ్రీ చైతన్య విద్యాసంస్థలు

-విద్యను వ్యాపారం చేస్తున్న చైతన్య విద్యాసంస్థలు
-పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా??
-విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్న చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
-అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా, మే22:సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగాలి అమలు చేయాలని ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని..ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు వివరిస్తూ.. ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యశాఖ ఏడి వెంకటేశ్వర రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్ లో, రూరల్ లో ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని పెంచుకోవలసి వస్తే కలెక్టర్ మరియు డిఇఓ.. మరియు పేరెంట్స్ కమిటీ నిర్ణయ అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి "జీవో" నెంబర్ 42 సూచిస్తుందని...ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు అర్హత ఉందని దీన్ని ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి పది నుండి 20% వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని దాంతోపాటు...జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని, స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్ రూమ్స్, అర్హత గల టీచర్స్, ఇట్లాంటి అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దాంతోపాటు జీవో నెంబర్ 1,10,92,42 .. ప్రభుత్వ జీవోలను పగడ్బందీగా అమలు చేసి...ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు.. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, ఒకటవ తరగతికి 9,000 నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు,, ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు పెట్టకుండా టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకి ఒక ఫీజు నిర్ణయించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు, ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారం అనుమతులు లేని విద్యా సంస్థలపై డీఈవో గారు తక్షణమే ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల చేస్తున్న విద్యా దోపిడి ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నవీన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నేటి యువతకు ఆదర్శం



- కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్, నాగమణి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, మే22:ఈరోజు తేదీ 21 మే 2025 రోజున భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా స్థానిక పొన్నల ఫ్లై ఓవర్ దగ్గర గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట డిసిసి లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, దేశం కోసం రాజీవ్ గాంధీ అనేక సేవలు చేసారని, భారతదేశానికి టెక్నాలజీని పరిచయం చేసి దేశ ప్రగతిని రాకెట్ వేగానికి చేర్చిన యువ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ బైరీ నాగమణి గారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని, రాజకీయ సేవా భావం కలిగిన దార్శనికుడు అని, అతని దూర దృష్టి వల్లనే మన దేశం, ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికి ఎదిగిందని, నేటి యువత రాజీవ్ గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి పెద్ద ఎత్తున ప్రవేశించి దేశ భవిష్యత్తును శాసించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిర్సనగండ్ల ఉప సర్పంచ్ రమేష్, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా





మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహానేత రాజీవ్ గాంధీ.దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్.అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి 34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహా నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ అని తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన ఐటీ విప్లవం ద్వారా భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని తెలియజేశారు.18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అలాగే అనేక సంస్కరణలను తన హయాంలో రాజీవ్ గాంధీ తీసుకోవచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెలుగు రమేష్, బాల్తే వెంకటేశం, ఎల్లన్న సురేందర్ రెడ్డి, ఉత్తమ నరేష్, కూతురి చందు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్, దేవర మైపాల్ యాదవ్, ఎదురు బాలరాజు, తిప్పనిపోయిన స్వామి, తిప్పన బోయిన పున్నవ్వ, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి




మనప్రజాప్రతినిధి//చేగుంట మే 21:భారతదేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాల త్యాగాల చరిత్ర కలదని గుర్తు చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య, బ్యాంకులో జాతీయం ఆర్థిక వనరులను సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీ సేవలు మరువలేనివని అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ పథకాలు, ప్రజల్లోకి తీసుకురావాలని కార్యకర్తలను కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి అత్యధిక స్థానాలు గెలుపొందులకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోదుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాముద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, జర్నల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కు వెళ్లాలంటే బురదలో ప్రయాణం



మనప్రజాప్రతినిధి//చేగుంట మే 21:చేగుంట మండల కేంద్ర లో గల బస్టాండ్ దగ్గర కొంచెం వర్షం వాన కురిసిన, రోడ్డు కనబడకుండ నీళ్లు ప్రవహిస్తాయి ప్రతిరోజు చాలామంది ఈ దారి గుండా హైదరాబాద్,మెదక్, ,కామారెడ్డి, నిజామాబాద్,ఆర్మూర్,నిర్మల్, ఈ బస్టాండ్ నుండి చాలామంది ప్రయాణికులు చాలా దూరం ప్రయాణిస్తుంటారు.ఈ రోడ్డు వెంబడి ఎన్నో బస్ లు, వాహనాలు రాకపోక లు సాగుతాయి,అయితే బస్టాండ్ దగ్గర వర్షం పడ్డప్పుడల్లా బస్టాండ్ వెళ్లాలంటే బురదలో ప్రయాణం చేయాల్సిందే,ఇలా నీరు రోడ్డు పక్కన గోంతలు కనబడకుండా జలమయం అయిపోతుంది,ఇలా గుంతలలో ప్రయాణికులు పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయి,దీని వల్ల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. బస్సు కోసం ప్రయాణికులు రోడ్డు పక్కన నిలబడితే ఏదైనా వాహనం ఆ నీటిలో నుండి వెళితే పక్కన ఉన్న వారి మీద పడడం జరుగుతుందని ఇప్పటికైనా రోడ్డు రవాణా సంస్థ అధికారులు గానీ, ఆర్ అండ్ బి, అధికారులు ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బక్రీద్, హనుమాన్ జయంతి పండుగ సోదర భావంతో జరుపుకోవాలి





మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ఏసీపి టౌన్ కార్యాలయం ఖమ్మం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లా టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ ..బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశు వుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు.ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశు వులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు.అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# ఏసీబీ కిచిక్కినగ్రామపంచాయతీ అవినీతి అధికారి!

మనప్రజాప్రతినిధి//నిజామాబాద్ జిల్లా:నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామపంచాయతీ సెక్రటరీ గంగామోహన్ లంచం తీసుకుంటుండగా బుధ వారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గొట్టుముక్కల గ్రామానికి చెందిన ముప్పడి రాజేందర్ అనే వ్యక్తికి సంబంధించిన భూ వ్యవహారంలో రూ. మొదట 20,000 లంచం డిమాండ్ చేయగా మొదటి విడుతగా 18, వేలు ఇచ్చు టకు ఒప్పందం కుదిరింది ఇట్టి రూపాయలను తీసుకునే క్రమంలో ఏసీబీకి అడ్డంగా దొ రి కి పో యా డ ం , గ్రామపం చాయతీ అవినీతి అధికారి ప్రస్తుతం ఏసీబీ అధికారుల విచారణ కొనసాగుతుంది.





# దొమ్మట గ్రామంలో అకాల వర్షంతో అన్నదాతల అయోమయం

(ప్రజా ప్రతినిధి దౌల్తాబాద్ మండల రిపోర్టర్ బొల్లం రాజేష్): ఈరోజు దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో ఈరోజు వర్షం వర్షం కురవడంతో అన్నదాతలు అయోమయం అవుతున్నారు. చేతికొచ్చిన వరి ధాన్యాన్ని అమ్ముకుందామన్న సమయంలో ఒకేసారి వర్షం రావడంతో వరి ధాన్యం తడిసి ముద్దయింది. పడగండ్ల వానతో నష్టపోయిన రైతులు కాస్త మిగిలిన వరి ధాన్యాన్ని అమ్ముకుందామంటే వర్షం కురవడంతో రైతులు పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారిని కోరుతున్నారు



# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 21: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న ఖమ్మంలో జరిగే కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం తాళ్లమడ గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన వామ పక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 100 రోజుల పని గ్యారెంటీ చేస్తూ తీసుకువచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో గ్రామాలను విలీనం చేసి లక్షలాది మందికి పని చూపించడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించిందన్నారు, రోజు కూలి రూ. 600లకు పెంచాలని డిమాండ్ చేస్తే రూ. 307లకు పరిమితం చేసిందన్నారు. కూలి డబ్బులు కూడా ఎప్పుడు వస్తాయో తెలియదు అన్నారు, వారం, వారం చెల్లింపులు లేవన్నారు, గత 12 సంవత్సరాల నుండి కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ టెంట్, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల పైన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, మంత్రులు మాట్లాడటం లేదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది, అధికారంలోకి రాగానే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పని పెడతాం, 150 పని రోజులు కల్పిస్తాం,400లు కూలి ఇస్తామని వాగ్దానాల గురించి మాట్లాడటం లేదన్నారు. తక్షణమే వీటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అయినంపూడి సనందన్ రావు, బెజవాడ లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, రాజేష్, కొరసా వెంకమ్మ, తడిక మల్ల నాగమ్మ, సూరిటి కృష్ణవేణి, సిరికొండ నాగేశ్వరరావు, నాగళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం చుంచుపల్లి పోలీస్ స్టేషన్సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మంగళవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్లి ను సందర్శించారు.ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సై ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# పిడుగు పడి రెండు ఆవులు మృతి

మనప్రజాప్రతినిధి//దేవరకొండ: పీఏ పల్లి మండలం పెద్దగట్టు గ్రామంలో బుధవారం ఉదయం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి విషాదం చోటు చేసుకుంది. మేరావత్ శంకర్ నాయక్ అనే రైతు రెండు పాడి ఆవులు మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు. చనిపోయిన ఆవుల విలువ సుమారు రూ. లక్ష ఉంటుందని పేర్కొన్నారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పడకేసిన పరిశుద్ధ్యం ఆందోళనకు దిగిన గ్రామస్థులు


మ న ప్ర జా ప్ర తి ని ధి //దే వ ర కొం డ : గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో పారిశుద్ధం పడకేసింది దాదాపు సంవత్సరం నుంచి మోరీలలో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి రోడ్లమీదకి వచ్చి ఇ%శీ%డ్లలోకి చేరడం వలన జనాలు రోగాల బారిన పడుతున్నాం అని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.బుధవారం గ్రామం లొ ప్రజలు ఎవరి ఇంటి ముందు వాళ్ళు మోరిలలో మట్టి పోసుకుని నిరసనలు తెలియజెస్తుండగా అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులకు ప్రస్తుతానికి సర్ది చెప్పారు.మండల ఎంపీడీఓ గారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండ పోయిందని అన్నారు.అధికారులు గ్రామ అధికారులు పట్టించుకోపోవడం దురదృష్టకరం అని, రాబోయే వర్షాకాలం లొ ఇంకా ఎన్నో బాధలు పడవలిసి వొస్తుందో అని వాళ్ళు



ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఆలా ఉండగానే గ్రామం లొ చెత్త కుప్పలు ఎక్కడికక్కడ కనపడుతున్నా అధికారులు మాత్రం మున్సిపాలిటీ వాహనాలు నడవడం లేదు అని వాటిని బాగుచేయడానికి పైసలు ఎక్కడినుండి తేవాలి అని అధికారులు చెప్పడం చాల విడ్డురంగా ఉందని గ్రామస్థులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మండల ఎంపీడీవో ఆఫీస్ ముందల మురికి నీరుతో నిరసన తెలియజేస్తామని గ్రామస్తులు తెలియజేశారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న

## రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్



ప్రజాప్రతినిధి/నారాయణఖేడ్:నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మండల్ చాప్టా కే గ్రామానికి చెందిన సిద్దుగొండ గారి కుమారుడు బీరప్ప వివాహ వేడుకల్లో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో గణపతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ చేతుల మీదుగా

## ప్రశంస పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కార్యాలయం ఖమ్మం గత ఏడాది డిసెంబర్ నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును చేదించడంలో కీలకమైన పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



మనప్రజాప్రతినిధి//తేదీ 21/052025 బుధవారం:తిరుమలగిరి చౌరస్తాలోభారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సభను బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు ఇందిరా రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశ సేవ కోసం దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ శ్రమిస్తూ భారతదేశం అభివృద్ధి పదంలో పయనించాలని కోరుకుంటున్న తరుణంలోనే వారు తీవ్రవాదుల చేతుల్లో తమ జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు ఈ దేశం కోసం ఇందిరాగాంధీ తమ అంగరక్షకులకు చేతుల్లో ప్రాణాలను కోల్పోగా రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ తీవ్రవాదుల చేతుల్లో హతమయ్యారని అన్నారు ఈ దేశం ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు అందుకు నిదర్శనం ఇందిరా రాజీవ్ గాంధీ లేని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ పి చంద్రశేఖర్ తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి . జిల్లా కార్యదర్శి సంకేపల్లి కొండల్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్ తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలలో

## పనులను త్వరగా పూర్తి చేయాలి



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, అభివృద్ధి పనుల పురోగతిని గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. దాదాపుగా అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడం పూర్తికావచ్చింది అని పేర్కొన్నారు. అదేవిధంగా వరద నష్ట ప్రభావంతో 27 అంగన్వాడీ కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 24 అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, పి ఆర్ ఈఈ ఆత్మ రావ్, ఈ ఈ నరేందర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ పరిస్థితి, పలు ప్రాంతాలలో డైనేజి వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు



శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న

## పోలేపల్లి నాగలక్ష్మి



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి, తండ్రి (పోలేపల్లి రాజు) పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధంతో

## జీవితాలు నాశనం




**నాకు న్యాయం చేయండి అత్తగారి ఇంటి ముందు నిరసన తెలియజేస్తున్న బాధిత మహిళ..**
**అక్రమ సంబంధంతో నిండు నూరేళ్లు జీవితాలు నాశనం అవుతా ఉన్నాయి మూడో వ్యక్తి భార్యాభర్తల మధ్యకు రావడం ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవ్వటం ఆనావాయితిగా వస్తుంది .అటువంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో చోటుచేసుకుంది.**

మనప్రజాప్రతినిధి//భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ గ్రామవాసి కేసుపాక వీరన్న వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని గాంధీ నగర్ లోని అత్తగారి ఇంటి ముందు కూర్చుని ధర్నా చేస్తున్న బాధిత మహిళా కేసు పాక బిందు పేద్దల సమక్షంలో పెళ్లి చేసుకుని 10 లక్షల కట్నం తీసుకొని,అదనంగా15లక్షల రూపాయల తీసుకుని పిల్లలు లేరని ఇతర కారణాలు చూపుతూ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తనను ఇబ్బంది పెడుతూ తనని వదిలించుకోవాలని చూస్తున్నాడని తన భర్త తనకి కావాలంటూ అత్తగారింటి ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న బాధిత మహిళ.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ

## రఘునందన్ రావు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 21 :చేగుంట పట్టణ కేంద్రనికి చెందిన బట్టల వ్యాపారి మంద్రు సుధాకర్ కుమార్తె హారిక, నవీన్ కుమార్,వివాహానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కర్ణం గణేష్ రవికుమార్,గోవింద్, భూపాల్, మాజీ జడ్పీటీసీ కర్ణం పాండు, కుమ్మరి నర్సిములు, అన్నం మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని రాజీవ గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, వారు మాట్లాడుతూ రాజీవ గాంధీ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముద్దవుతున్న ధాన్యపురాసులు

మనప్రజాప్రతినిధి//తెలుగు దిన పత్రిక జిల్లా చేగుంట మే 21:మెదక్ మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో మెదక్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో భారీ గా నష్టం వాటిల్లింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలా వద్ద ధాన్యం నిలువలు వర్షానికి తడిసి కొన్ని చోట్ల వర్షపు నీటిలో కొట్టుకపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గత మూడు రోజుల గ కురుస్తున్న వర్షం అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద తూకం చేసి లారీలు రాక నిలిచిపోయిన దాన్యం బస్తాలు, ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు అవుతుంటే దిక్కుతోచని



స్థితిలోరైతులుఅయోమయంగా ఉన్నారని, చేతికొచ్చిన పంట దెబ్బతిందని ఈ వర్షం తో ధాన్యం రాశులలో మొలకలు కూడా వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు ఎలాంటి లాభం లేదని నష్టమే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రైతులు వేడుకుంటున్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని తప్పనిసరిగా అమలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు ( ఆర్టిఇ) చట్టాన్ని అమలు చేయబోమని ప్రకటించడం అర్థహీనమని ఎన్.బి.ఎం.ఐ నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ విమర్శించారు. బుధవారం నాగారంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ జారీ చేసిన నిబంధనలను పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తమకిష్టమొచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నాయని, ఇది పూర్తిగా వ్యతిరేకమని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యాసంవత్సరం పాఠశాలలు 15 నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచుకుంటున్నాయి. కానీ పేద విద్యార్థులకు ఉచిత విద్య కల్పించడంలో మాత్రం వెనుకడుగు వేస్తున్నాయి. ఇది దారుణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, 25 శాతం ఉచిత సీట్లు



కేటాయించని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి" అని రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.అలాగే, ఫీజుల నియంత్రణ చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని, విద్యా వ్యవస్థను లాభాల కోసం ఉపయోగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# సూర్యాపేట జిల్లాలో అవినీతి తిమింగలం

**-సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలో ఏసీబీ సోదాలు**
**-ఏసీబీ వలలో చిక్కిన సూర్యాపేట ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ ఇస్లావత్ వినోద్.**

మనప్రజాప్రతినిధి//నసూర్యాపేటజిల్లా చిలుకూరు, మే22:మహబూబ్నగర్ జిల్లా కల్వకుర్తి లో ఏఈగా పనిచేసి కొద్దిరోజుల క్రితమే సూర్యాపేట జిల్లాకు బదిలీ.ఏఈ వినోద్ అన్న కొడుకు మూర్తి ఎంబిలపై సంతకాల వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించాడని అనుమానం. గత రాత్రి వినోద్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు మూర్తి స్వగ్రామం చిలుకూరు మండలంలోని శీతలతండాలో వివరాలు



అడిగి తెలుసుకుంటున్న అనిశా అధికారులు అప్ స్కాడింగ్ లో ఉన్న మూర్తి.

# తిరంగా యాత్ర ఘనంగా నేరేడుచర్ల పట్టణంలో

**-పాకిస్తాన్ పై యుద్ధంలో భారత్ సాధించిన ఘనవిజయం**
**-జాతీయ జెండాలతో తిరంగా యాత్ర నిర్వహించారు.**
**-రాజకీయ, సామాజిక ప్రముఖులు , యువత , సామాన్య ప్రజలు తిరంగా యాత్రలో పాల్గొన్నారు.**



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల, మే22:ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ పై యుద్ధంలో భారత్ సాధించిన ఘనవిజయం సందర్భంగా కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి ల అధ్యక్షతన బుధవారం సాయంత్రం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారులపై నేరేడుచర్ల, ఇతర మండలాల ప్రముఖులు, రాజకీయ, సామాజిక ప్రముఖులు , యువత , సామాన్య ప్రజలు జాతీయ జెండాలతో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చల్ల శ్రీలతరెడ్డి , వంగవీటి శ్రీనివాసరావు, సంకినేని వరుణ్, కొణతం సత్యనారాయణరెడ్డి, కేసరి శోభారెడ్డి ,ధనుంజయ నాయుడు, తాళ్ళూరి లక్ష్మీనారాయణ , బాల వెంకటేశ్వర్లు, సరికొప్పుల నాగేశ్వరరావు, చిన్నపల్లి శ్రీను,



పోకల వెంకటేశ్వర్లు, జింకల భాస్కర్, యారవ సురేష్, , లక్ష్మణ్, తాలూరి రమేష్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జూలూరి అశోక్, కొత్తూరు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, నరి నాయక్ , సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్తన బోయిన విజయ్, గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సూరిబాబు, నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మోహన్, సపావత్ రాము, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ ఆర్మీ జవాన్ల వెంటే మేమున్నాం అనే భరోసా ఇస్తున్నామని , మన శత్రు దేశమైన పాకిస్తాన్ ని మన ఆర్మీ జవానులు చిత్తుచిత్తుగా ఓడించి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పినందుకు ఆర్మీ జవానులకు పాదాభివందనమని, శత్రుదేశంతో పోరాడినప్పుడు ప్రభుత్వం ఏదైనా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వానికి మద్దతిస్తామని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పామని ఇక మళ్ళీ మనతో పెట్టుకుంటే పాకిస్తాన్ పూర్తిగా నీలమట్టమవుతుందని తెలియజేశారు

# ధాన్య సేకరణ కేంద్రాన్ని పరిశీలించిన డి ఎం సుగుణ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సివిల్ సప్లై డి ఎం సుగుణ బాయ్ కీసర గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రాన్ని మిల్లులను క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారు అకాల వర్షాలు పడుతున్న కారణంగా కొనుగోలు కేంద్ర ఇన్చార్జి ముందస్తు జాగ్రత్తతో ధాన్యం తడవకుండా కొన్న ధాన్యం తర్పలిన్ కప్పుకోవలసిందిగా ఇంకా అవసరమనుకుంటే డిఎంఓ గారి కలిసి అవసమైన తర్పలిన్ తెచ్చుకావలెను.కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజు కి ఆ రోజు రైస్ మిల్లులకు తరలించవలెను.ఎఫ్ఏక్యూ పాడి నీ మాత్రమే కొనుగోలు చేయవలెను.కొన్న దాన్యాన్నీ వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట:పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామదివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశలను కొనసాగిస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశాన్ని రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్తే బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు దోచిపెడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబం అంతా దేశానికోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు బొమ్మల యాదగిరి గ్యదరి మధు కలీముద్దీన్ పూజల గోపి మార్క సతీష్ గౌడ్ దాస్ అంజయ్య వహాబ్ మెరుగు రాజు చండి శ్రీనివాస్. కవిత మార్క పద్మ రజిని సన సాయి ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు